క్లుప్తంగా

రైతు కుటుంబానికి డాక్టర్ వెంకయ్య పరామర్శ



మాట్లాడుతున్న పీడీసీసీబీ మాజీ చైర్మన్ డాక్టర్ వెంకయ్య

కొండపి: మండలంలోని నెన్నూరుపాడు గ్రామానికి చెందిన రైతు చల్లా మధుసూదన్ రెడ్డి కొండపి టుబాకో బోర్డు వెనుక ఉన్న రియల్ ఎస్టేట్ వెంచర్‌లో శుక్రవారం విగతజీవిగా పడి ఉన్నాడు. ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్న నేపథ్యంలో పీడీసీసీబీ మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య పరామర్శించారు. రైతు మృతిపై కొండపి ఎస్సై ప్రేమ్ కుమార్‌తో చర్చించారు. బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకయ్య మాట్లాడుతూ.. పొగాకు రైతులు గిట్టుబాటు ధర కోసం ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందన కరువైందన్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి పొగాకు రైతులకు న్యాయం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఆయన వెంట మండల కన్వీనర్ బచ్చల కోటేశ్వరరావు, కోయవారిపాలెం సుబ్బు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఉన్నారు.

యోగాంధ్ర సాధన ప్రతి ఒక్కరి లక్ష్యం



యోగా శిక్షణ తరగతుల్లో సచివాలయ సిబ్బంది

హనుమంతునిపాడు: యోగాంధ్ర సాధన ప్రతి ఒక్కరి లక్ష్యమని ఎంపీడీఓ ఎం. రంగసుబ్బరాయుడు అన్నారు. శుక్రవారం మండల ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహిస్తున్న యోగా శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరికి మానసిక ఉల్లాసంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం ఇస్తాయన్నారు. యోగా చేస్తే ఎటువంటి వ్యాధులు రాకుండా మంచి ఆరోగ్యాని పొందవచ్చన్నారు. యోగా ఉప యోగాల గురించి వివరించారు. అనంతరం ట్రైనర్స్ వివిధ యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు. సర్వేయర్ రమణయ్య, సీనియర్ అసిస్టెంట్ గోనా రమేష్, వీఆర్వోలు సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



సర్టిఫికెట్లు అందజేస్తున్న గ్రంథపాలకుడు

కనిగిరి రూరల్: గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారంతో ముగిసాయి. చివరి రోజు డ్రాయింగ్, వ్యాసరచన, తెలుగు, ఇంగ్లీష్ కథలు చెప్పడం, ఆటల పోటీలు నిర్వహించారు. వివిధ పోటీల్లోని విజేతలకు జేవీవీ, స్థానిక నాయకులు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. 26 మంది విద్యార్థులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. గ్రంథపాలకుడు ఎస్కే షరీఫ్ అహ్మద్, జేవీవీ నాయకులు గయాజ్ బాషా, మస్తాన్ బాబు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం రూ.2.21 లక్షలు



హుండీ కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

సింగరాయకొండ: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాతసింగరాయకొండలోని వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం దేవదాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో హుండీ కానుకలు లెక్కించారు. ఆలయానికి 84 రోజుల వ్యవధిలో రూ.2,21,135 ఆదాయం సమకూరిందని ఈఓ పి.కృష్ణవేణి తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఉదయగిరి వెంకట లక్ష్మీనరసింహాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



నాటిన మొక్కల వద్ద నేషనల్ హైవేస్ ప్రాజెక్టు డైరెక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది

టంగుటూరు: భావితరాలు బాగుండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని నేషనల్ హైవేస్ ప్రాజెక్టు డైరెక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం టంగుటూరు టోల్ ప్లాజా ప్రాంగణంలో ఎస్‌హెచ్ఏవ సింహపురి ఎక్స్‌ప్రెస్ వే లిమిటెడ్ సిబ్బందితో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా ప్లాజా ప్రాంగణంలో మొక్కలు నాటి వాటి ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు హెడ్ జయరాం అమరబాబు, టీం లీడర్ సురేష్ బాబు, మేనేజర్ సురేష్ కుమార్, ఆనంద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.







గ్రామాల్లో సచివాలయాలు, ఆర్బీకే భవనాలు

కూటమి నేతల కుట్రతో కన్నీరు పెడుతున్న పల్లెలు

- బోసిపోయిన సచివాలయాలు
- ఏడాది కావస్తున్నా అందని సేవలు
- వలంటీర్లు, ఎండీయూ వాహన సేవలు రద్దు
- వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పట్టణ, గ్రామాల అభివృద్ధి

కనిగిరి రూరల్:

పల్లె కన్నీరు పెడుతుందో.. కనిపించని కుట్రలా.. అంటూ కవి గోరటి వెంకన్న పాడిన పాటలోని భావాన్ని, బాధను.. నేటి కూటమి పాలకులు నిజం చేస్తూ ఆ పాటలోని ఆ వాస్తవికతను కళ్ల కట్టినట్లు చూతున్నారు. ఏడాదిలో ఎన్నో విధ్వంసకాలు చేశారు. పల్లెలోని సేవా కాంతిని కాలరాస్తూ రాష్ట్ర ప్రజలను తీవ్ర ఇక్కట్లపాలు చేస్తున్నారు. గాంధిజీ ఆశయ సాధనే దిశగా 2019–24 కాలంలో రాష్ట్రంలో వేసిన ప్రతి మంచికి మంగళం పాడుతూ గ్రామ స్వరాజ్య పాలనకు ఎసరు పెడుతున్నా కూటమి కుట్ర రాజకీయంపై ఏడాది కాలంలోనే ప్రజలు ఈసడించుకుంటున్నారు.



రూ.12 కోట్లతో వేసిన కనిగిరి-కలగట్ల రోడ్డు

వైఎస్సార్ సీపీ పాలనలో..

- సచివాలయ వ్యవస్థతో గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారానికి తొలి అడుగు పడింది.
- ఆర్‌బీకేలతో రైతులకు మరింత చేరువగా సేవలు.. పంటలకు మద్దతు ధర.. కియోస్కో యంత్రాలతో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, విత్తన ఇండెంట్, సకాలంలో పంపిణీ చేశారు.
- ఊరి బడిలో ఆంగ్ల విద్య, నాడు-నేడుతో మారిన పాఠశాలల రూపు రేఖలు, సుందరంగా ముస్తాబైన పాఠశాల భవనాలు, ప్రాంగణాలు.
- పల్లె ప్రజల వైద్య సేవలకు ఫ్యామిలీ డాక్టర్ సేవలు
- గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత వైద్య సేవలు, వైద్య పరీక్షలు, ఆరోగ్య వైద్య సురక్ష శిబిరాలు
- వలంటీర్లతో ఇంటింటికీ పింఛన్లు..కార్యాలయాల చుట్టూ తిరగకుండా నేరుగా ఇంటి వద్దకే వచ్చి దరఖాస్తులు స్వీకరించి అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు వేగంగా అందించే ప్రక్రియ
- తద్వార ఎంతో మంది యువతకు ఉపాధి కల్పన
- వలంటరీ వ్యవస్థతో తక్షణ ప్రభుత్వ పథకాల సేవలు (కొత్త రేషన్ కార్డులు, చేర్పులు, మార్పులు, ధ్రువీకరణ పత్రాలు వగైరా) నేరుగా ఇంటికి.
- ఏడాదిలో రెండు సార్లు కొత్త పింఛన్లు
- గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో 540 రకాల ప్రభుత్వ సేవలు
- ఏ పని కావాలన్నా స్వగ్రామంలోనే సచివాలయం ఉందన్న భరోసా
- మండల, నియోజకవర్గ కేంద్రాలకు కాకుండా గ్రామంలోని సచివాలయాల వద్దకే రెవెన్యూ, వ్యవసాయ ఇతర శాఖల అధికారులు వచ్చి సేవలు అందించే ప్రక్రియ
- ప్రజలకు జవాబుదారీతనంగా నిలిచే పాలకులు
- ఇంటింటికీ రేషన్ పంపిణీ
- ఎండీయూ వాహనాలతో ప్రతి నెలా వేల కుటుంబాలకు ఇంటి గుమ్మం వద్దకు వెళ్లి రేషన్ సరుకులు అందజేయడం.
- ఎండీయూ వాహనాల ఏర్పాటుతో ఆపరేటర్లకు, అసిస్టెంట్లకు ఉపాధి, నిరుద్యోగ సమస్యకు కొంత పరిష్కారం. ఇలా..ఎన్నో రకాల సేవలు అందించింది నాటి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం.

నేటి కూటమి పాలనలో..

- ఎన్నికల్లో ఇచ్చిన మాట తప్పి వలంటరీ వ్యవస్థను రద్దు చేశారు. లక్షల కుటుంబాలను రోడ్డుపాలు చేశారు.
- రేషనలైజేషన్ పేరుతో పిడుగు.. సచివాలయాలు కుదింపు. ఉద్యోగులపై పెరగనున్న పనిభారం.
- తాజాగా రేషన్ పంపిణీకి మంగళం పాడారు. వేలాది మంది ఎండీయూ ఆపరేటర్ల ఉపాధికి ఎసరు పెట్టారు.
- తద్వార రేషన్ పంపిణీ వ్యవస్థ అస్తవ్యస్తం కానుంది.
- మళ్లీ ప్రజలకు పాత రేషన్ కష్టాలు
- ఆర్‌బీకే వ్యవస్థ నిర్వీర్యం, మూలన పడిన కియోస్కో యంత్రాలు, సీహెచ్‌సీ కమిటీలకు చెల్లు చీటి
- అమలు కానీ రైతు పథకాలు, రైతుకు దక్కని గిట్టుబాటు ధర, ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం
- ఇలా ఏడాదిలోనే గ్రామ స్వరాజ్యానికి కూటమి సర్కార్ తూట్లు



అగ్రి ల్యాబ్



నాడు-నేడుతో రూపుదిద్దుకున్న పాఠశాల భవనం

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన శాశ్వత అభివృద్ధి

- ఆరు మండలాల్లో 93 సచివాలయ భవనాలు రూ.36.60 కోట్ల ఖర్చుతో నిర్మాణం
- 93 రైతు భరోసా కేంద్రాలను రూ.20.27 కోట్లతో నిర్మించారు.
- 86 హెల్త్ క్లీనిక్ కేంద్రాలు రూ.15 కోట్లతో నిర్మాణం
- రూ.61.33 లక్షలతో నియోజకవర్గంలో అగ్రి టెస్టింగ్ ల్యాబ్
- నియోజకవర్గంలోని 458 పాఠశాలల్లోని 1–10 విద్యార్థులు 29,737 మందికి రూ.7.13 కోట్లు విలువైన జేవీకే కిట్లు పంపిణీ
- మొదటి విడతలో నాడు-నేడు కింద 154 పాఠశాలలు రూ.18.5117 కోట్లతో అభివృద్ధి. రెండో విడతలో 144 పాఠశాలలకు సుమారు రూ.20 కోట్లు మంజూరు కాగా సగానికి పైగా పనులు పూర్తి చేసి నిధులు ఖర్చు చేశారు. (ఎన్నికల కోడ్ రావడంతో పనులు ఆగాయి) కూటమి సర్కార్ వచ్చాక మిగిలిన పనులు చేపట్ట లేదు.

కూటమి కోత

కనిగిరి నియోజకవర్గంలో 105 సచివాయాల్లో 974 మంది సచివాలయ ఉద్యోగులు పనిచేస్తున్నారు. రేషనలైజేషన్ పేరుతో సచివాలయాల సంఖ్య 53కు చేరనుంది. ఉద్యోగులు సగానికిపైగా కుదించనున్నారు. కొన్ని చోట్ల సచివాలయాలు ఉండే పరిస్థితి లేదు.

- భర్తీ కాని సచివాలయ ఖాళీ పోస్టులు
- ఆరు మండలాల్లో 1,466 మంది వలంటీర్లను తీసేశారు.
- తాజాగా 56 మంది ఎండీయూ ఆపరేటర్లకు స్వస్తి పలికారు.

దద్దాల ప్రత్యేక పూజలు



సీతారాముల మూల విగ్రహమూర్తుల పూజల్లో దద్దాల, నాయకులు

పామూరు: మండలంలోని తాతాయపల్లెలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సీత, రామ, లక్ష్మణ, హనుమంత విగ్రహమూర్తుల ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాత్రి వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, పలువురు పార్టీ నాయకులు ఆలయంలో పూజలు చేశారు. అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేయగా కమిటీ, నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. మండల పార్టీ అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, కందుల శ్రీనివాసరెడ్డి, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఎం.అనంతరెడ్డి, ఎం.వెంకటసుబ్బారెడ్డి, బద్రిస్వామి రంగారెడ్డి, వీరాంజనేయరెడ్డి, దుగ్గిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కందుల శివరామిరెడ్డి, బత్తుల మస్తాన్‌రెడ్డి, జంగటి వీరాంజనేయులు, జి.ఆదినారాయణరెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, జి.శ్రీనివాసులు, ఎం.అశోక్‌రెడ్డి, యూ.ఆదినారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, మితికాల బాలకృష్ణ, ఎం.సంజీవరెడ్డి, రామాంజనేయరెడ్డి, జయరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, యడవల్లి శ్రీరాములు, జంగిటి రామాంజనేయులు, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా నాగూర్ మీరావలి గంధ మహోత్సవం



దర్గాలో పూజలు చేస్తున్న చైర్మన గఫార్

కనిగిరి రూరల్: మండంలోని పోలవరం శ్రీ హజరత్ నాగూర్ మీరావలి 17వ గంధ మహోత్సవం శుక్రవారం రాత్రి వైభవంగా జరిగింది. ఉరుసు సందర్భంగా హజరత్ వారి దర్గాను విద్యుత్ దీప, పూల అలంకరణతో సుందరంగా తీర్చిదిద్దారు. కుల, మత, వర్గాలకతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి జెండాను తప్పెట్లు, తాళాలతో గ్రామోత్సవం నిర్వహించారు.

ప్రత్యేక పూజలు చేసిన చైర్మన్ గఫార్

నాగూర్ మీరావలి దర్గాలో మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ ప్రత్యేక పూజలు చేశారు. ఎంతో నియమ నిష్టలతో, భక్తిశ్రద్ధలతో హజరత్ వారికి నైవేద్యం సమర్పించారు. బీసీ సంఘ నాయకులు ఎస్కే బారాయిమామ్, ఎస్కే బాజీ, విజేత విద్యా సంస్థల అధినేత పసుపులేటి అరుణోదర్, మాజీ కౌన్సిలర్ సయ్యద్ నాయబ్ రసూల్, మాజీ ఏఎంసీ డైరక్టర్ బొట్టు శ్రీను, సమద్, బాషా పాల్గొన్నారు.

పొగాకు సరాసరి ధర కేజీ రూ.249.28



వేలం నిర్వహిస్తున్న ఇన్చార్జి వేలం నిర్వహణ అధికారి ఎం.సత్య శ్రీనివాస్



వేలం నిర్వహిస్తున్న శ్రీనివాసరావు

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన వేలంలో పొగాకు సరాసరి ధర కేజీ రూ. 249.28గా పలికిందని ఇన్‌చార్జ్ వేలం నిర్వహణ అధికారి ఎం.సత్య శ్రీనివాస్ తెలిపారు. క్లస్టర్ పరిధిలోని అక్కచెరువుపాలెం, గోగినేనివారిపాలెం, వెన్నూరు గ్రామాలకు చెందిన రైతులు 774 బేళ్లను వేలానికి తీసుకొని వచ్చారు. అందులో 605 బేళ్లు కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 169 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ.280, కనిష్ట ధర కేజీ రూ.180 గా నమోదైంది. వేలంలో 18 కంపెనీలు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

పొగాకు సరాసరి ధర కేజీ రూ.239.03

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శుక్రవారం సరాసరి ధర కేజీ రూ.239.03 పలికిందని వేలం నిర్వహణాధికారి ఎ.శ్రీనివాసరావు తెలిపారు. క్లస్టర్ పరిధిలోని సాధువారిపాలెం, టంగుటూరు, వావిలేటిపాడు, జరుగుమల్లి గ్రామాలకు చెందిన రైతులు 653 బేళ్లను వేలానికి తీసుకురాగా 546 కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 107 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ.280, కనిష్ట ధర కేజీ రూ.185 పలికింది. వేలంలో 12 కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

9వ తేదీ గ్రామ సచివాలయాల్లో మాస్ ర్యాలీ

జరుగుమల్లి(సింగరాయకొండ): ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రజలకు యోగాపై అవగాహన కల్పించేందుకు మండల పరిధిలోని అన్ని గ్రామ సచివాలయాల్లో 9వ తేదీ మాస్‌ర్యాలీ నిర్వహించాలని ఎంపీడీఓ రమణమూర్తి ఆదేశించారు. మండలంలోని అన్ని శాఖల అధికారుల సమన్వయంతో, ప్రజాప్రతినిధులతో ర్యాలీ నిర్వహించాలని శుక్రవారం ఓ ప్రకటనలో సూచించారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్



సింగరాయకొండ -డాక్టర్ సురేష్



దద్దాల నారాయణ యాదవ్

సింగరాయకొండ: త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆకాంక్షిస్తూ వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి, పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ శుభాకాంక్షలు తెలిపారు.

దద్దాల బక్రీద్ శుభాకాంక్షలు

కనిగిరి రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండగను ముస్లింలు సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. అల్లాహ్ కృపతో, దయతో, అందరూ సంతోషంగా జీవించాలని, ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని దద్దాల ఆకాంక్షించారు.

బైకర్లకు హెల్మెట్ తప్పనిసరి..

టంగుటూరు: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై నాగమల్లేశ్వరరావు సూచించారు. శుక్రవారం టంగుటూరు టోల్ ప్లాజా వద్ద హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి ఎస్సై కౌన్సెలింగ్ ఇచ్చారు. 19 మంది రహదారులకు రూ.6,065 జరిమానా విధించారు.

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కమిటీలను శుక్రవారం ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది.

సింగరాయకొండ మండలం..

పార్టీ ఉపాధ్యక్షులుగా గొల్లపోతు గోవర్ధన్, పాకనాటి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా కొల్లూరి సాయికోటి, బల్లికురవ బ్రహ్మయ్య, సయ్యద్ ఆబిద్‌ఆలీ, చామల ఉదయశంకరరెడ్డి, సెక్రటరీలుగా ఉన్నం వెంకట సురేష్ బాబు, అంబటి పవన్, ఆరేటి లక్ష్మీనారాయణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కేశవరపు కృష్ణారెడ్డి, మలినేని వెంకటేశ్వర్లు, జెట్టి జానకిరామిరెడ్డి, దాసరి శేషయ్య, షేక్ కరీం, మాదాల శంకర్,వి మాలకొండయ్య, సింగం శ్రీధర్‌రెడ్డి, పాకనాటి సుబ్బారెడ్డి, ప్రభాకరరెడ్డి నియమితులయ్యారు.

జరుగుమల్లి మండలం..

పార్టీ ఉపాధ్యక్షులుగా వాకా నారాయణరెడ్డి, దగ్గుమాటి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శులుగా దగ్గుమాటి బూసిరెడ్డి, బొల్లినేని శ్రీనివాసరావు, పుల్లగుర బాలకోటయ్య, కార్యదర్శులుగా పావులూరి పాపయ్య, నూతలపాటి శేషయ్య, పత్తిపాటి సింగయ్య, కె.అజయ్‌వర్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కొన్నూరి లక్ష్మణరావు, ఉప్పాళ్ల శ్రీనివాసరావు, చుండూరి సురేష్, కె.వేణురెడ్డి, ముప్పా శ్రీను, చాగంటి ప్రసాద్, చెన్నారెడ్డి మాలకొండయ్య, పావులూరి నరసింహం, పోటు గోపికృష్ణ, కాటా నరశింహారావు, అద్దంకి చెన్నకేశవులు, సోము కృష్ణారెడ్డి, చుండూరి వెంకటేశ్వర్లు, వై.శ్రీనివాసరెడ్డి, పచ్చవ బ్రహ్మయ్య నియమితులయ్యారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌నకు పది మంది ఎంపిక



దుగ్గిరెడ్డి మంజూష, నాగులవరం



కువ్వారపు వర్షిత్, చెన్నపునాయునిపల్లి



జీవీ వైష్ణవి, చెన్నపు నాయునిపల్లి



మేకల మనోహర్, శీలంవారిపల్లె



చావా శ్రీవెంకట మహి, శీలంవారిపల్లె

సీఎస్‌పురం (పామూరు): నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షలో 10 మంది విద్యార్థులు సత్తాచాటారు. ఆర్థికంగా వెనుకబడిన, ప్రతిభ ఉన్న విద్యార్థులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ పథకాన్ని అమలు చేస్తోంది. 9వ తరగతి నుండి ఇంటర్ వరకు ప్రభుత్వం ఏటా రూ.12 వేలు జమ చేయనుంది. ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు జెడ్పీహెచ్ఎస్ సి.నాగులవరానికి చెందిన దుగ్గిరెడ్డి మంజూష, పల్లా రామకృష్ణ, గుమ్మా భవ్యశ్రీ, కోనేటి అశ్విని, అవ్వారి జ్ఞానప్రసన్న, ఎంపీయూపీఎస్ చెన్నపునాయునిపల్లెకు చెందిన జీవీ వైష్ణవి, వర్షిత్, కేవీఎస్ఎల్ శీలంవారిపల్లె జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన మేకల మనోహర్, చావా శ్రీవెంకట మహిలు, జెడ్పీహెచ్ఎస్ అంబవరానికి చెందిన వి.సంతోష్‌లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారికి హెచ్ఎంలు బి.డేవిడ్, షరీఫ్ అహ్మద్‌లు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

వైభవంగా శేషవాహన సేవ



ధ్వజారోహణం నిర్వహిస్తున్న అర్చకులు, ఈఓ



భరతనాట్యం

పామూరు: మండల కేంద్రం పామూరు రుక్మిణి, సత్యభామా సమేత శ్రీమదన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, ఉభయదాతల ఆధ్వర్యంలో ధ్వజారోహణం, శేషవాహనసేవ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు నారాయణం సత్యబాబు, గోపీస్వామిలు విశిష్ట పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పూజల్లో పాల్గొనగా తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా డాన్స్ బృందం ప్రదర్శించిన భరతనాట్యం, కూచిపూడి, జానపద నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో యారవ శ్రీనివాసులు, పువ్వాడి రామారావు, తిరివీధి జనార్దన్, ఆలయ మాజీ చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు, బండ్లా నారాయణ పాల్గొన్నారు.